జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## భద్రాద్రి కొత్తగూడెం


శనివారం | 21 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 4



## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో కలెక్టర్



**ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** మండలంలోని బోయి తండాలో గ్రామంలో శుక్రవారం జరిగిన సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. తండా వాసులు సంప్రదాయ పద్ధతిలో హారతి ఇచ్చి, సంప్రదాయ నృత్యాలతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. కలెక్టర్ చేతుల మీదుగా భోగ్ కార్యక్రమం నిర్వహించబడగా, అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మిగతా 2 లో...



2 లో..

# కేటీసీలో కాలుతున్న లో లో గ్రేడ్ బొగ్గు నిల్వలు..

- సొమ్ము చేసుకోవడంలో కేటీసి అధికారులు విఫలం
- సింగరేణికి కోట్లలో నష్టం

కోయగూడెం ఓసి లో అన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు లక్షల టన్నుల మేర పేరుకుపోయాయి. అన్ గ్రేడ్ బొగ్గును కేఓసి అధికారులు సొమ్ము చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారునే ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. ఫలితంగా బొగ్గు నిల్వలు మంటల్లో బుగ్గి అవుతున్నాయి.

• టేకులపల్లి, ప్రజాజ్యోతి



## ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో ఆనందం

**ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల వల్ల లబ్ధిదారులు ఎంతో ఆనందంగా ఉన్నారని ఎమ్మెల్యే కొరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం సర్పంచ్ పాయం లలిత, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము చేతుల మీదుగా లబ్ధిదారురాలు పొలెబోయిన భాగ్యాలు ఇందిరమ్మ ఇంటి రిబ్బన్ కట్ చేపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇంటి ద్వారా వారి సొంత ఇంటికలను సాకారం చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఇంకా మూడు విడతలు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల పేదలందరిని అదుకోవాలనే మంచి ఉద్ధేశంతో మిగతా 2 లో...

## గ్రూప్ వన్ _గ్రూప్ టు_డీఎస్సీ ఇతర పరీక్షల ప్రిపేర్ కు మెటీరియల్లు ఐటీడీఏ ద్వారా అందిస్తా...

- ఐటిడిఏ పిఓ రాహుల్



**పాల్వంచ, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** నిరుద్యోగులైన యువతి యువకులకు డీఎస్సీ, గ్రూప్ వన్ గ్రూప్ టు, ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి కావలసిన మెటీరియల్, పుస్తకాలు , ఆన్లైన్ క్లాసుల నిర్వహణకు ఐటీడీఏ ద్వారా తప్పనిసరిగా సహాయ సహకారాలు అందిస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ యువతి యువకులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం కొత్తగూడెంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంను గ్రంథాలయం చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆహ్వానం మేరకు ఆయన సందర్శించి, గ్రంథాలయం లోని అన్ని గదులను పరిశీలించి కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతి యువకులకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మిగతా 2 లో...

## సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



**పాల్వంచ, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన పరిశీలించారు. ఈ సందర్భంగా క్యాంపులో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్ లైన్ దరఖాస్తుల నమోదు విధానాన్ని ఆమె ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు, సేవల లభ్యత, వైకల్యం నిర్ధారణకు వినియోగిస్తున్న పరికరాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు ,సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ మిగతా 2 లో...

## గ్రూప్ వన్_గ్రూప్ టు_డీఎస్సీ ఇతర పరీక్షల ప్రిపేర్ కు మెటీరియల్ను ఐటీడీఏ ద్వారా అందిస్తా...



(మొదటి పేజీ తరువాయి...)

కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యే యువతి యువకులు శ్రద్ధగా చదివి అనుకున్నది సాధించే వరకు విశ్రమించకూడదని, అవసరమైతే అనుభవజ్ఞుల సలహాలు సూచనలు తీసుకొని పరీక్షలకు ప్రిపేర్ కావాలని అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ఐటీడీఏ తరపున అందిస్తానని అన్నారు. గిరిజన యువతి యువకులు ఇతర కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి మారుమూల మండలాలలో గ్రంథాలయంలు లేక ఇబ్బందులు పడుతున్నారని చంద్రుగొండ, టేకులపల్లి, దమ్మపేట మండలాలలో తప్పనిసరిగా గ్రంథాలయం నిర్మాణానికి ఐటీడీఏ ద్వారా సహకరించాలని గ్రంథాలయం చైర్మన్ వీరబాబు పిఓ దృష్టికి తీసుకురాగా ఆ మండలాలలో ప్రభుత్వ స్థలాలు ఏమైనా ఖాళీగా ఉంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకొని వెంటనే ప్రతిపాదనలు తనకు పంపించాలని, తప్పనిసరిగా ఆ మండలాలలో గ్రంథాలయం నిర్మాణం చేపట్టి పాఠకులకు ఇబ్బందులు కలగకుండా అన్ని వసతి సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీఈలు, ఏఈలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సదరం క్యాంపును పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన



(మొదటి పేజీ తరువాయి...)

ఐడెంటిటీ యు డి ఐ డి కార్డులు తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందుతాయని తెలిపారు . ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా తదితర రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని తెలిపారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందస్తుగా దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు , సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సదరం క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, మరుగుదొడ్లు, ర్యాంపులు, వీల్ చెయిర్లు వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని అన్నారు . పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు, వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్ లో నమోదు చేసి, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది బలమైన ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో వైద్య నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేఓసీలో కాలుతున్న లో లో గ్రేడ్ బొగ్గు నిల్వలు..



**టేకులపల్లి, ఫిబ్రవరి20, ప్రజాజ్యోతి:** కోయగూడెం ఓసి లో అన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు లక్షల టన్నుల మేర పేరుకుపోయాయి.అన్ గ్రేడ్ బొగ్గును కేఓసి అధికారులు సొమ్ము చేసుకోవడంలో ఘోరంగా విఫలమయ్యారునే ఆరోపణలు వెలువెత్తు తున్నాయి. ఫలితంగా బొగ్గు నిల్వలు మంటల్లో బుగ్గి అవుతున్నాయి.లక్షల టన్నుల మేర ఆన్గ్రేడ్ బొగ్గు నిల్వలు ఉన్నాయి. కోయగూడెం ఓసి లో ప్రతిరోజు 3000 టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతూ ఉంటుంది. కాగా బొగ్గులో నాణ్యత లేకపోవడంతో నాణ్యమైన బొగ్గును,షెల్ ను వేరుచేసి కోల్ యార్డులలో నిలువ చేశారు.గ్రేడ్ బొగ్గును మాత్రమే సరఫరా చేస్తుండగా ఆన్ గ్రేడ్ బొగ్గు నిల్వలు మాత్రం కొండలను తలపిస్తూ పేరుకుపోయాయి.గత రెండు మూడు నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది.కాగా ప్రస్తుతం ఎండలకు బొగ్గు నిల్వలుకు మంటలు మరింతగా అంటుకున్నాయి. కేఓసీ అధికారులు నామమాత్రంగా నీళ్లు పెట్టి చేతులుదులుపుకుంటున్నారు.కానీ బొగ్గును ప్రవేట్ పరిశ్రమలకు ఎలా విక్రయించాలనే దానిపై శ్రద్ధ చూపకపోవడం శోచనీయం, బొగ్గు పోగతో సమీప గ్రామాల ప్రజలకు ఆరోగ్యపరంగా ముప్పు ఉన్నది. నిల్వ ఉన్న బొగ్గు ప్రతి రోజు కాలిపోతుండం వలన దాని ద్వారా వచ్చే పొగల వలన కే ఓసి పరిసర ప్రాంతాలలో వాతావరణ కాలుష్యం పెరిగిపోయింది.ప్రజలు శ్వాసకోశ సంబంధిత వ్యాధులకు బారిన పడే ప్రమాదం పొంచి ఉంది గ్రామస్తుల ఆరోపిస్తున్నారు.

**బాడీ లారీలకి ఎందుకు ఇవ్వడం లేదు..?**

కేఓసి నుంచి ప్రైవేట్ పరిశ్రమలకు ప్రతి రోజు బాడీ లారీల ద్వారా అన్ గ్రేడ్ బొగ్గును తరలిస్తుంటారు. అయితే కె ఓ సి యాజమాన్యం పరిమిత సంఖ్యలో బాడీ లారీలకు అనుమతి ఇవ్వడం తావిస్తుంది. ప్రతిరోజు వందల సంఖ్యలో బాడీ లారీలు చెక్పోస్ట్ సమీపంలోని యార్డ్ లోడింగ్ లేక రోజుల తరబడి ఎదురు చూస్తుంటారు. కానీ నిల్వ ఉన్న బొగ్గు నిల్వలకు అనుగుణంగా ప్రైవేట్ పరిశ్రమలకు బొగ్గును విక్రయిస్తే ఆన్ గ్రేడ్, లో గ్రేడ్ బొగ్గు నిల్వలు ఎప్పుడో తగ్గిపోయేవి. కానీ అధికారులు ఉదాసీలత కారణంగా లక్షల టన్నుల అన్ గ్రేడ్, లో గ్రేట్ బొగ్గు నిల్వలు బుగ్గి అవుతున్నాయి. సింగరేణి సంస్థకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతుందని కార్మిక వర్గాలు ఆరోపిస్తున్నారు. కే ఓ సి అధికరణ నిర్వాకమే ఇందుకు ప్రధాన కారణమని ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఈ విషయపై కోయగూడెం ఓసి ప్రాజెక్టు అధికారి గోవిందరావును వివరణ కోరే ఎందుకు ఫోన్ ద్వారా పలుమార్లు ప్రయత్నించినప్పటికీ ఆయన నుంచి ఎటువంటి స్పందించలేదు. ఈ విషయంపై ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ ను వివరణ అడిగినందుకు ఫోన్ ద్వారా సంప్రదించగా వారి నుంచి ఎటువంటి స్పందన లభించలేదు.

## సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో కలెక్టర్





(మొదటి పేజీ తరువాయి...)

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని సమాజం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. యువత చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువత భవిష్యత్తు అభివృద్ధి కోసం జిల్లా పరిపాలన వంతు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతమైన ఈ తండాలో విద్యావంతులు ఎదగడం ప్రశంసనీయమని, ఉన్నత విద్య సాధించిన వారిని చూసి ఇతరులు స్ఫూర్తి పొందాలని సూచించారు. తమ తండాకు జిల్లా కలెక్టర్ పర్యటనపై తండా వాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. బన్సీ, డాక్టర్. సునీంద్ర, డాక్టర్. రామ్ నివాస్, ప్రాంత వాసులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారుల్లో ఆనందం





(మొదటి పేజీ తరువాయి...)

ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు.b అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి, సర్పంచ్ పాయం లలిత, మజీ వైస్ ఎంపిపి మండల రాము, ఉప సర్పంచ్ ఆదిత్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మడుగు సాంబమూర్తి, నాయకులు బండి ఆనంద్, కాకటి భార్గవ్, ఈసం లక్ష్మణ్, రాకేష్, నవీన్, వికాస్, రాము, యల్లయ్య, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, గాలిపల్లి స్వరూప తదితరులు పాల్గోన్నారు.

# వృద్ధురాలికి రేషన్ కార్డు మంజూరు చేయండి

- **సి పీ ఐ ఏంఎల్ కార్యదర్శ ముసలి సతీష్**



**చర్ల, ఫిబ్రవరి 20:(ప్రజా జ్యోతి ):**చర్ల మండలం తెగడ గ్రామపంచాయతీ అంజనాపురం గ్రామంలో పక్షవాతంతో మెంతుల రమణ దివ్యంగురాలు వృద్ధరాలుకి వివాహం జరగలేదు అన్న తమ్ముడు అక్క చెల్లెలు తల్లిదండ్రులు ఎవరూ లేనీ అభాగ్యురాలు ఒంటరి మహిళ పది నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం కొత్త తెల్ల రేషన్ కార్డులు ఇస్తాం పాత రేషన్ కార్డులో మీ పేరు డిలేట్ చేయించి మీ సేవలో కొత్త రేషన్ కార్డుకు ఆన్లైన్ చేయించుకోండి అని తెలియచేయగా చర్ల మీ సేవలో ఆన్లైన్ చేయించింది కానీ రెవెన్యూ అధికారుల దగ్గర 10 నెలల నుండి పెండింగ్ లో ఉంది రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఒక దివ్యంగురాలు 10నెలల నుండి బియ్యం రాక ఇంటిటికి తిరిగి బిక్షం అడుక్కుటుందనీ అదే రెవిన్యూ అధికారులు రేషన్ కార్డు పెండింగ్ లో లేకుండా పని చేసి ఉంటే ఆమె ఇంటిటికి తిరిగి అడుక్కోవలసిన అవసరం లేదు కదా దీనికి కారణం రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యమేననీ చర్ల రెవిన్యూ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోని ఇటువంటి పొరపాటులు భవిష్యత్ లో జరగకుండా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా ముసలి సతీష్ చర్ల తాసిల్దార్ శ్రీనివాసుతో మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డు వచ్చేంతవరకు తెగడ పంచాయతీలో ఉన్న గిరిజన స్టోర్ లో మెంతుల రమణకు కొంతకాలం బియ్యం వచ్చే విధంగ సేల్స్ మెన్ తో మాట్లాడి బియ్యం ఇప్పించండి అని అడగగా అది నా పరిధి కాదు అని చెప్పి మాట్లాడటం ఇది చాలా దుర్మార్గమైన పరిస్థితి 100 ఎకరాలు ఉన్న భూస్వాములకూ చర్ల మండలంలో రెవెన్యూ అధికారులు తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారు అగ్రవర్ణకులస్థుకు అంతస్తులు ఉన్నవారికి కార్లు బంగ్లాలు ఉన్నవారికి కూడా తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారని కానీ నిరుపేద కుటుంబాలకు దివ్యాంగులకు తెల్ల రేషన్ కార్డులు పెండింగ్ లో పెడుతున్నారని బియ్యం రాక దివ్యాంగులు ఇంటింటికి తిరిగి అడుక్కొని తింటున్నారని దీని కారణం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమేనని మానవతా దృక్పథంతో ఆలోచించి జిల్లా అధికారులు కలెక్టర్ చర్ల రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకొని చర్ల మండలంలో ఉన్న బడుగుబలహీన వర్గాలకు నిరుపేదలకు అన్యాయం జరకుండా రోజులు తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరకుండ న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తెల్ల రేషన్ కార్డులు ప్రతి పేదవాడికి తిండి దొరికే విధంగా చూడాలని సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం అని లేని ఎడల చర్ల రెవిన్యూ కార్యాలయం ముట్టడిస్తాం అని అన్నారు.

## 4 మావోయిస్టుల స్మారక చిహ్నాల కూల్చివేత






**చర్ల, ఫిబ్రవరి 20:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో భద్రతా దళాలు వేర్వేరు ఆపరేషన్లలో, పోలీస్ స్టేషన్ ఫర్సేగఢ్ పోలీస్ స్టేషన్ టారెమ్ పరిధిలో నిర్మించిన మొత్తం 04 మావోయిస్టు స్మారక చిహ్నాలను కూల్చివేశారు. ఎఫ్ ఓ బి పిల్లూర్ సి ఆర్ పీ ఎఫ్ 214 బెటాలియన్ ఆపరేషన్ సమయంలో, నీలండగు అడవిలో నిర్మించిన 15 అడుగుల ఎత్తైన మా వోయిస్టు స్మారక చిహ్నాలను కూల్చివేశారు. టారెమ్ పోలీస్ స్టేషన్ప పరిధిలోని సి ఆర్ పీ ఎఫ్ 153 బెటాలియన్ ఆపరేషన్ సమయంలో, పెద్దగేలూర్ కొత్తగూడ అడవిలో నిర్మించిన మూడు మావోయిస్టు స్మారక చిహ్నాలను కూల్చివేశారు. మావోయిజాన్ని పూర్తిగా ని ర్మూలించడం ఈ ప్రాంతంలో శాశ్వత శాంతి, భద్ర త అభివృద్ధిని స్థాపించే లక్ష్యంతో మావోయిస్టుల నిర్మాణాలను అవశేషాలను భద్రతా దళాలు క్రమపద్ధతిలో తొలగిస్తున్నాయి అని అధికారులు అన్నారు .

## ఏరియాలో పర్యటించిన డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ప్లానింగ్)





**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 20 – ప్రజాజ్యోతి:**సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం సాయంత్రం కొత్తగూడెం ఏరియాలో పర్యటించారు. వెంకటేష్ ఖని కోల్ మైన్స్ లో జరుతున్న మట్టి తొలగింపు పనులను సమీక్షించారు అనంతరం వికే సిఎం లోని బొగ్గు ఉత్పత్తి కి సంబందించిన సర్వే మ్యాప్ లను సంబంధిత అధికారులతో పరిశీలించి మట్టి తొలగింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సింగరేణి అధికారులకు, కాంట్రాక్టర్ కు ఆదేశించారు. డైరెక్టర్ రోజు వారి బొగ్గు ఉత్పత్తి , రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవీ నరసింహారావు గారిని అడిగి తెలుసుకున్నారు. తరువాత డైరెక్టర్ మాట్లాడుతూ... నూతనంగా అనుమతులు వచ్చిన వికేఓసిబొగ్గు ఉత్పత్తి ప్రారంభ పనులను ఆలస్యం చేయకూడదని, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో పూర్తి చేయాలని అలాగే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముంద స్తు జాగ్రతలు తీసుకోవాలని, అలాగే బొగ్గు నాణ్యత సామర్థ్యం పెంచేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచనలను సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తో పాటు జిఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్, కొత్తగూడెం ఏరియా ఎస్ ఓ టు జిఎం జి వి కోటి రెడ్డి, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎంవి నరసింహారావు, మేనేజర్ రామచంద్ర మురళీ, సెక్యూరిటీ అధికారి యూ.అభిలాష్ ఇతర సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన ఐటీడీఏ పీవో



**టేకులపల్లి,ఫిబ్రవరి20,ప్రజాజ్యోతి:**టేకులపల్లి మండల కేంద్రలోని బస్టాండ్ సెంటర్లోని గ్రంథాలయ భవనాన్ని శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ పిఓ బి. రాహుల్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకులపల్లి కీ నూతన గ్రంథాలయ భవనమును మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. ఈ గ్రంథాలయమును టేకులపల్లి విద్యావంతులు, ఉపాధ్యాయులు, ఉద్యోగ అవకాశం పొందేవారు వినియోగించుకోవాలని ఆయన సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, గ్రంథపాలకుడు ఆర్. నాగన్న,ఆఫీస్ ఇంచార్జ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు సీమంతాలు



**టేకులపల్లి,ఫిబ్రవరి20,ప్రజాజ్యోతి:**టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామపంచాయతి బద్దుతండలోని అంగన్వాడి కేంద్రాలలో కే.అనురాధ ఆధ్వర్యంలో బద్దుతండా సర్పంచ్ బానోత్ నరేష్ పిల్లలకు అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారములో భాగంగా శిశువు,చిన్నపిల్లల ఆహారము అలవాట్లపైన,తల్లిపాలు ప్రాముఖ్యత గురుంచి, గర్భవతులు,బాలింతలకు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వార్డు మెంబర్ భుక్యా జయ, స్కూల్ టీచర్స్ ఎచ్ ఎం రమణ, కళ్యాణి, అంగన్వాడీ టీచర్స్ బి. సునీత, బి. జ్యోతి, ఆయా బి. మారు , తల్లులు, పిల్లలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప సర్పంచ్ శ్రమదానం



**బూర్గంపహాడ్,ఫిబ్రవరి20 (ప్రజా జ్యోతి):**బూర్గంపహాడ్ మండలం పరిధిలోని కృష్ణ సాగర్ గ్రామం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం పరిసర ప్రాంతాన్ని శుక్రవారం ఉపసర్పంచ్ భూక్య మోహన్ రావు పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలతో కలిసి శ్ర మదానంలో పాల్గొన్నారు. గ్రా మంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈర్రి మోష, ఉసిల్ల మలుసూరు, తాటి సహదేవ్, పొన్నాల నారాయణ, గ్రామ పెద్దలు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన డిఎస్పి



**ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** ఇల్లందు డిఎస్పి యు వెంకన్న బాబు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయాలని డిఎస్పి కి ఎమ్మెల్యే సూచించారు.

## సెక్యూరిటీ సిబ్బందికి శిక్షణా తరగతుల ముగింపు



**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 20 – ప్రజాజ్యోతి:**సింగరేణి వ్యాప్తముగా ఉన్న ఎస్&పిసి సెక్యూరిటీ గార్డులకు విడతల వారీగా నిర్వహించే ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతుల లో భాగముగా నాలుగు రోజుల పాటు కొత్తగూడెం ఎస్&పిసి ట్రైనింగ్ సెంటర్ లో నిర్వహించిన 54వ ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణా తరగతులు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ... సెక్యూరిటీ సిబ్బంది అందరికీ క్రమశిక్షణ అనేది ముఖ్యం అని, మన క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నపుడే మనకు గుర్తింపు వస్తుందని, ట్రాఫిక్ కంట్రోల్ శిక్షణ సెక్యూరిటీ సిబ్బంది అందరికీ అవసరం అని, ఈ శిక్షణ వలన డ్యూటీ జీవితం లోనే కాకుండా, వ్యక్తిగతంగా కూడా ఉపయోగ కరమైనదని, ఈ నాలుగు రోజుల శిక్షణా కాలంలో ట్రాఫిక్ రెగ్యులేటరీ చట్టం, మాండేటరీ, కాషనరీ, ఇన్ఫర్మేటరీ సిగ్నల్స్, ట్రాఫిక్ పాయింట్ మన్ డ్యూటీస్, క్రౌడ్ కంట్రోల్ వంటి అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే పూర్తి అవగాహన కలిగించడం జరిగినదని తెలిపారు. ఈ శిక్షణ వలన ఎటువంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా, మెయిన్ గేటు వద్ద, చెక్ పోస్ట్ ల వద్ద రద్దీ లేకుండా సాఫీగా అందరు తమ విధులను సక్రమంగా నిర్వహించేందుకు దోహదం చేస్తుంది అని, యస్& పిసి విభాగము పటిష్టంగా ఉండేందుకు కావలసిన అన్ని రకాల చర్యలు, యస్& పిసి ట్రైనింగ్ సెంటర్ అభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు యాజమాన్యం అందిస్తుంది అని, కావున సెక్యూరిటీ సిబ్బంది అందరు మెరుగైన వృత్తి నైపుణ్యంతో, అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి ఆస్తులు, స్థలాలను పరిరక్షించాలని, సమాజ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని తెలిపారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక అయిన శ్రీనివాసరావు, శ్రీనివాస్ కు బహుమతి ప్రదానం చేసారు. శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు నిత్యవసరాలను వితరణ చేసారు. ఈ కార్యక్రమంలో డి. నారాయణరెడ్డి, ట్రైనింగ్ ఇన్ స్పెక్టర్, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీటెక్ విద్యార్థి మృతి



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి):** ఆంధ్రాలోని గుంటూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో సారపాకకు చెందిన ఓ బీటెక్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని సారపాకకు చెందిన చిట్టి పుల్లారెడ్డి, సరిత దంపతుల కుమారుడు నాగ వెంకటరెడ్డి(20) ఉన్నత చదువుల నిమిత్తం గుంటూరు వెళ్లాడు. అయితే గురువారం సాయంత్రం తన స్నేహితుడు విజయవాడలోని తన ఇంటికి వెళ్లామని అనడంతో గుంటూరు హైవేలో ద్విచక్రవాహనంపై తన స్నేహితుడితో కలిసి వెళుతూ ఆగి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ సంఘటనలో ఇద్దరూ కిందపడటంతో వెనుక నుంచి వేగంగా వస్తున్న కంటైనర్ లారీ నాగవెంకటరెడ్డి తలపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలై దుర్మరణం పాలవ్వగా అతని స్నేహితుడికి కూడా తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుడు నాగ వెంకటరెడ్డి పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఎంసెట్లోనూ 10వేల ర్యాంకుతో గుంటూరులోని ఓ కళాశాలలో బీటెక్ విద్య కోసం ప్రభుత్వ కోటాలో సీటు సాదించాడు.నాగ వెంకటరెడ్డి తండ్రి పుల్లారెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. చేతికందిన కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో సారపాకలోని తన నివాసం వద్ద విషాధచాయలు అలుముకున్నాయి. శుక్రవారం నాగ వెంకటరెడ్డి మృతదేహాన్ని తీసుకురావడంతో విగతజీవులుగా మారి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. తన స్నేహితుడిని చూసేందుకు మిత్రులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తల్లిదండ్రుల రోధన మిన్నంటడంతో అక్కడున్న ప్రతిఒక్కరినీ కంటతడి పెట్టించింది.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన సదస్సు

**కొత్తగూడెం సింగరేణి, ఫిబ్రవరి 20 – ప్రజాజ్యోతి:** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ నందు జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెయిన్ హాస్పిటల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ... ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను నిర్వహిస్తారు. ఈ దినోత్సవాన్ని యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ కాన్సర్ కంట్రోల్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం క్యాన్సర్ వ్యాధిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ముందస్తు నిర్ధారణ మరియు సమయానుకూల చికిత్స ప్రాముఖ్యతను తెలియజేయడం, అలాగే క్యాన్సర్ బాధితులకు మానసిక, సామాజిక మద్దతు కల్పించడం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్ వంటి అనేక రకాల క్యాన్సర్లు విస్తరిస్తున్నాయి. జీవనశైలిలో మార్పులు, పొగాకు వినియోగం, మద్యపానం, అసమతుల్య ఆహారం, వ్యాయామం లోపం మరియు కాలుష్యం వంటి కారణాలు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతున్నాయని నివారణ మరియు ముందస్తు నిర్ధారణక్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్స విజయవంతమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, పొగాకు వినియోగాన్ని పూర్తిగా మానేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, రోజువారీ వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చు. మహిళలు రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరమని అన్నారు. "క్యాన్సర్పై అవగాహన – జీవన రక్షణకు మొదటి అడుగు" అనే సందేశంతో, మనమందరం కలిసి క్యాన్సర్ను ఎదుర్కొని, బాధితులకు మద్దతుగా నిలుద్దామని, సమయానికి నిర్ధారణ, సరైన చికిత్స, ధైర్యం ఉంటె క్యాన్సర్ను జయించవచ్చని అన్నారు. అనంతరం డాక్టర్ జీఎం కార్యాలయంలోని అధికారులు, ఉద్యోగస్తులు క్యాన్సర్ పై అడిగిన సందేహాలను నివృత్తి పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కే సూర్యనారాయణ రాజు, ఎజిఎం (ఫైనాన్స్) ఈ. భీభాత్స, ఎజిఎం (పర్సనల్) జీవి. మోహన్ రావు, రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ సూపర్డెంట్ ఏం పరశురాములు, మెయిన్ హాస్పిటల్ హెల్త్ డాక్టర్ డి లలిత కుమారి, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.




## గ్రామ సమస్యలు పరిష్కరించండి



**బూర్గంపహాడ్, ఫిబ్రవరి20 (ప్రజా జ్యోతి):**బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని శుక్రవారం మణుగూరు లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, వార్డు మెంబర్ రొడ్డ పుల్లారెడ్డి, వెంకట్ రెడ్డి శ్రీను,ఆదిరెడ్డి, పెరమయ్య,కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన చైర్ పర్సన్ దంపతులకు ఘన సన్మానం



**ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపల్ నూతన చైర్ పర్సన్ గా ఎన్నికైన దొడ్డ కిరణ్ మిత్ర దానియల్ దంపతులను శుక్రవారం సాహితి విద్యాసంస్థల డైరెక్టర్ ఎంఎస్ నాగిరెడ్డి – నిర్మల దంపతులు శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గా దొడ్డ కిరణ్ మిత్ర దానియల్ ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలిపేందుకు కృషి చేయాలని కోరారు.

## శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్టలో ఎమ్మెల్యే దంపతులు







**ఇల్లందు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి:**మండలంలోని మాణిక్యారం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్టలో శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య – లక్ష్మి దంపతులు హాజరై ప్రత్యేక పుజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చరణాల నడుమ ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, సర్పంచ్ పూనెం స్వర్ణలత సంతోష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, కిన్నెర నర్సయ్య, గ్రామ ప్రముఖులు ఉపేందర్, చెన్నూరి శ్రీను, చెన్నూరి కృష్ణ, వెంకటపతి, మోకాళ్ళ కృష్ణ, వెంకటేష్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.